
# సకలపూజలు
# SAKALAPOOJALU

## 1. బాలగణపతి



ఈ బాలగణపతికి నాలుగు చేతులు. కుడి వైపున క్రింది నుండి పైకి మామిడి పండును 1, అరటిపండ్లు 2, అట్లే ఎడమ వైపున పనసపండును 1, చెఱకుగడను 2, నాలుగు చేతులతో ధరించి తొండముతో మోదకము (లడ్డుకము)ను పట్టుకొని, బాల సూర్యునివలె ప్రకాశించుచున్న బాల గణపతికి నేను నమస్కరించు చున్నాను. (రక్తవర్ణము)


## 2. తరుణగణపతి



ఈ తరుణగణపతికి ఎనిమిది చేతులు, కుడి వైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, వెలగపండును 2, వరికంకులును 3, అంకుశమును 4, అట్లే ఎడమ వైపున కుడుమును 1, నేరేడు పండును 2, చెఱకుగడను 3, పాశమును 4, ఎనిమిది చేతులతో ధరించి లేత సూర్యునివలె ఎఱ్ఱనగు శ్రీ తరుణ గణపతి మిమ్ములను ఎల్లప్పుడు రక్షించును గాక. (రక్తవర్ణము)

## 3. భక్త గణపతి

ఈ భక్త గణపతి శరత్కాలమేఘమువలె తెల్లని శరీరకాంతి కలవాడు. ఈతనికి




నాలుగు చేతులు. కుడివైపున క్రింది నుండి పైకి మామిడి పండును 1, అరటిపండును 2, అట్లే ఎడమవైపున బెల్లముతో చేయబడిన క్షీరాన్న పాత్రమును 1, కొబ్బరికాయను 2, ధరించిన నాలుగు చేతులు కల ఈ భక్త గణపతిని నేను భుజింతును. (శ్వేత వర్ణము)




Created with
nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional

## 4. వీర గణపతి



ఈ వీరగణపతి ఎఱ్ఱని శరీరకాంతి కలవాడు. ఈతనికి పదునారు చేతులు. కుడి వైపున క్రింది నుండి పైకి వరుసన బాణమును 1, అంకుశమును 2, గొడ్డలిని 3, కుంతమును 4, ముద్గరమును 5, శూలమును 6, కత్తిని 7, చక్రమును 8, అట్లే ఎడమ వైపున వింటిని 1, నాగమును 2, గదను 3, ధ్వజమును 4, ఖట్వాంగమును 5, శక్తిని 6, పాశమును 7, గాలమును 8, పదునారు చేతులతో ధరించి ఉండును. అట్టి వీరగణపతిని నేను ఎల్లప్పుడు స్మరింతును. (రక్తవర్ణము)

## 5. శక్తి గణపతి



ఈ శక్తిగణపతి సంధ్యాకాంతి వంటి ఎఱ్ఱని శరీరచ్ఛాయతో నుండును. పసుపు పచ్చని శరీర కాంతితో, చక్కని శరీరము కల దేవిని తన వామ నిజకరములతో కౌగిలించి ఆమెతో కలసికొనిన కటిప్రదేశము కలిగియుండును. ఈ శక్తి గణపతి కుడిభాగమున నిజకరముచే తనదంతయును 1, పరహస్తముచే అంకుశమును 2, ఎడమ పరహస్తముచే పాశమును ధరించి ఉండును. కనుక ఈతనికి నాలుగు చేతులు. భయమును పోగొట్టునట్టి శ్రీ శక్తి గణపతిని ప్రార్థింతును. (సిందూర వర్ణము)

## 6. ద్విజ గణపతి



శ్రీ ద్విజగణపతి చంద్రునివలె తెల్లని శరీర కాంతి కలవాడు. ఈతనికి నాలుగు చేతులు. నాలుగు ఏనుగు ముఖములు. ఈ ద్విజగణపతికి కుడివైపున క్రింద నుండి పైకి జపమాలను 1, దండమును 2, అట్లే ఎడమ వైపున పుస్తకమును 1, కమండలును 2, నాలుగు చేతులతో ధరించి యుండును. ఇట్టి రూపములో నున్న ఓ ద్విజ గణపతీ! నిన్ను ఎవ్వరు స్మరించునో వారు ధన్యులు. (శుభ్రవర్ణము)




Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional

## 7. సిద్ధ గణపతి



శ్రీ సిద్ధగణపతి లేతపసుపు రంగు గల శరీరకాంతి కలవాడు. ఈతనికి నాలుగు చేతులు, కుడివైపున క్రింది నుండి పైకి మామిడిపండును 1, గొడ్డలిని 2, అట్లే ఎడమ వైపున పూలగుత్తిని 1, చెఱకుగడను 2, తొండముతో నువ్వులు కుడుము ను ధరించి యుండును. శ్రీదేవి సమృద్ధ దేవియనువారితో కూడియుండి హేమపింగళ వర్ణము గల సిద్ధ గణపతీ! నీకు నమస్కారము. (పింగళ వర్ణము)

## 8. ఉచ్ఛిష్ఠ గణపతి



ఈ ఉచ్ఛిష్ఠ గణపతి నల్లని శరీరకాంతి కలవాడు. ఈతనికి నాలుగు చేతులు, కుడివైపున క్రింది నుండి పైకి జపమాలను 1, కలువ పువ్వును 2, అట్లే ఎడమ వైపున వీణను 1, వరికంకిని 2, తుండముతో దానిమ్మ పండును ధరించును. ఇట్టి ఉచ్ఛిష్ఠ గణపతి ఎల్లరను రక్షించును గాక. (మఱియొక విధము) ఈ ఉచ్ఛిష్ఠ గణపతి కామ మోహము కలవాడు. లేక కామముచే మోహము కలవాడు. (నీలవర్ణము)

## 9. విఘ్న గణపతి



శ్రీ విఘ్నగణపతి బంగారువలె పచ్చని శరీరకాంతి కలవాడు. ఈతనికి పదిచేతులు. కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, పూల బాణములను 2, అంకుశమును 3, గొడ్డలిని 4. చక్రమును 5, అట్లే ఎడమవైపున పూలగుత్తిని 1, చెఱకువింటిని 2, పాశమును 3, రెల్లుగడ్డిని 4, శంఖమును 5, ధరించి పది చేతులతో, సర్వాభరణములతో, ప్రకాశించుచుండును. (స్వర్ణవర్ణము)

## 10. క్షిప్రగణపతి



శ్రీ క్షిప్రగణపతి ప్రత్తి పువ్వువలె అందమైన ఎఱ్ఱని శరీర కాంతి కలవాడు. ఈతనికి నాలుగు చేతులు, కుడివైపున క్రింది నుండి పైకి దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమ వైపున కల్పలతను 1, పాశమును 2, తొండముతో రత్నకలశ మును ధరించి యుండును. అట్టి క్షిప్రగణపతిని ధ్యానింప వలెను. (రక్తవర్ణము)



Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional


# సకలపూజలు
SAKALAPOOJALU

## 11. హేరంబగణపతి



శ్రీ హేరంబగణపతి స్వచ్ఛమగు తెల్లని శరీరకాంతి కలవాడు. ఈతనికి ఐదు ఏనుగు ముఖములు. పది చేతులు సింహ వాహనము ఉండును. ఈ గణపతికి కుడి వైపున క్రింది నుండి పైకి వరుసను అభయ ముద్రను 1, తన దంతమును 2, ముద్గరమును 3, జపమాలను 4, అంకుశమును 5, పది చేతులలో ధరించి యుండును. అట్టి శ్రీహేరంబ గణపతి ఎల్లరను రక్షించుగాక. (గౌర వర్ణము)

## 12. లక్ష్మీగణపతి




శ్రీలక్ష్మీ గణపతి తెల్లని శరీరకాంతి కలవాడు. కనుక ప్రకాశించుచున్న అమృత ప్రవాహమువలె నుండును. ఈతనికి పది చేతులు. ఇరువైపుల ప్రియురాండ్రగు నిరువురు స్త్రీ దేవతలుందురు. వారల కుడి ఎడమ చేతుల యందు ఒక్కొక్క నల్ల తామరపువ్వు ఉండును. ప్రియురాండ్రను తన కుడి ఎడమ నిజకరములతో కౌగలించి యుండును. ఆ స్వామి కుడివైపున క్రింది నుండి పైకి వరుసను పెంపుడు చిలుకను 1, దానిమ్మపండును 2, ఖడ్గమును 3, అంకుశమును 1, అట్లే ఎడమ వైపున వరదముద్రను 1, రత్నపాత్రమును 2, ఖడ్గమును 3, అంకుశమును 1, అట్లే ఎడమవైపున వరదముద్రను 1, రత్నపాత్ర మును 2, కల్పలతను, పాశమును 4, ధరించి మిగిలిన ఎనిమిది చేతులతో ఒప్పారును. ఇట్టి లక్ష్మీగణపతి ఎల్లరను రక్షించు గాక! (గౌరవర్ణము)

## 13. మహాగణపతి



శ్రీమహాగణపతి ఎఱ్ఱనిశరీరకాంతితో, ఏనుగు మొగముతో, నెలవంక శిరోభూషణముతో, మూడుకన్నులతో, పదిచేతులతో, అనురాగము వల్ల తన తొడమందున్న ప్రియురాలగు స్త్రీ దేవీమూర్తిని ఎడమ కరముచేత అశిష్టుడై (కౌగలించినవాడై) వుండును. ఆ దేవీమూర్తికి రెండు చేతుల యందు పద్మము లుండును. (రక్త వర్ణము)



## 14. విజయ గణపతి

శ్రీ విజయగణపతి ఎఱ్ఱని శరీరకాంతితో, నాలుగు చేతు లతో, ఎలుక వాహనముతో నుండును. ఈ స్వామి కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే



Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional


ఎడమ వైపున మామిడిపండును 1, పాశమును 2, నాలుగు చేతులతో ధరించి ఉండును. అట్టి శ్రీ విజయ గణపతి మా సర్వ విఘ్నములను నశింప చేయుగాక. (రక్త వర్ణము)

## 15. నృత్త గణపతి



శ్రీ నృత్త గణపతి పచ్చని శరీర కాంతులతో, కల్పవృక్షము యొక్క క్రింది భాగమున నాట్యము చేయుచుండును. అందువలన నీతడు కల్పనృత్త గణపతి యనబడును. ఈతనికి నాలుగు చేతులు, కుడి వైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమవైపున గొడ్డలిని 1, పాశమును 2, తొండముచేత అపూపమును (లడ్డును) పట్టుకొని యుండును. నాట్యము చేయు చుండుటచేత ఈ ఐదు వస్తువులు ఐదు రకములుగా కదలుచుండును. అట్టి చేతుల యందు నాట్యభంగిమము చేత వంచబడిన అంగుళులు (వ్రేళ్ళు) కల కల్పవృత్త గణపతిని నేను భజింతును. (పీత వర్ణము)

## 16. ఊర్ధ్వ గణపతి



ఈ ఊర్ధ్వ గణపతి బంగారువలె పచ్చనగు శరీరచ్ఛాయతో, ఎనిమిది చేతులతో నుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, బాణమును 2, వరికంకిని 3, ఎఱ్ఱకలువ పూవ్వును 4, అట్లే ఎడమ వైపున ఆలింగనమునకు ఊర్ధ్వ కరమును 1, చెఱకు వింటిని 2 గదను 3, పద్మమును 4, ధరించును. పచ్చని ఇంపైన శరీరము గల తన ప్రియురాలగు స్త్రీ మూర్తిని ఆలింగనము చేయవలయునని ఎడమ కరమును ఎత్తిన ఊర్ధ్వ గణపతి నాకు శుభములను ఇచ్చుగాక! (కనక వర్ణము)

## 17. ఏకాక్షర గణపతి




ఈ ఏకాక్షర గణపతి ఎఱ్ఱని శరీరచ్ఛాయతో, ఎఱ్ఱని మైపూతతో, ఎఱ్ఱని వస్త్రములతో, ఎఱ్ఱని పూవులతో, లావైన శరీరముతో, శిరము నందు నెల వంక భూషణముతో, మూడు కన్నులతో, పొట్టి కాలుసేతులతో, ఏనుగు ముఖముతో, పాముల హారముతో పద్మముపై కూర్చుండి ఉండును. ఈ స్వామి తొండములో దానిమ్మ పండును, కుడివైపున క్రింద నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమ వైపున వరదముద్రను 1, పాశమును 2, నాలుగు చేతులతో ధరించును. సుఖముల నిచ్చు ఏకాక్షర గణపతి భక్తులకు ఐశ్వర్యమును ఇచ్చుగాక! (రక్త వర్ణము)



Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional

## 18. వర గణపతి



ఈ వరగణపతి సిందూరమువలె ఎఱ్ఱనైన శరీరకాంతితో, ఏనుగు మొగముతో, మూడు కన్నులతో, శిరమున నెలవంక భూషణముతో, నాలుగు చేతులతో నుండును. కుడిచేతియందు ధ్వజమును, ఎడమచేతి యందు పద్మమును ధరించిన, పుష్టి అను పేరుగల దేవిని హత్తుకొనిన శరీరము కలవాడై ఉండును. ఈతని తొండమునందు ధనము గల పాత్రముండును. కుడి వైపున క్రింది నుండి పైకి మధువుతో నిండిన కపాలమును 1, అంకుశమును 2, అట్లే ఎడమవైపున కరముతో ప్రియురాలగు పుష్టిదేవిని స్పృశించుచుండును 1, పాశమును 2 ఉండును. అట్టి శ్రీవరగణపతిని మిక్కిలి భజింతును. (రక్త వర్ణము)

## 19. త్ర్యక్షర గణపతి




శ్రీ త్ర్యక్షర గణపతి ఏనుగు ముఖముతో, కదలుచున్న విసనకఱ్ఱల వంటి చెవులతో, బంగారువంటి పచ్చని శరీర కాంతితో, నాలుగు చేతులతో నుండును. తొండము నందు మోదకము (లడ్డును) ధరించియుండును. కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమ వైపున మామిడి పండును 1, పాశమును 2, నాలుగు చేతులతో ధరించి ఉండును. ఇట్టి త్ర్యక్షర గణపతి స్వామిని దినదినము స్మరింప వలయును. (స్వర్ణ వర్ణము)

## 20. క్షిప్ర ప్రసాద గణపతి




శ్రీ క్షిప్ర ప్రసాద గణపతి ఎఱ్ఱని శరీరకాంతితో, ఏనుగు మోముతో, శిరమున చంద్రరేఖతో, సర్వాంగముల యందు ప్రకాశించు భూషణములతో, లావైన ఉదరముతో, వికసించిన తామర పూవు నందు ఉపవిష్టుడై (కూర్చున్నవాడై) ఉండును. ఈతనికి నాలుగు చేతులు, కుడివైపున క్రింద నుండి పైకి తనదంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమ వైపున కల్ప లతను 1, పాశమును 2, అట్లే తొండముతో దానిమ్మ పండును ధరించి ఉండును. అట్టి శ్రీ క్షిప్రప్రసాద గణపతి నాకు ఐశ్వర్యమును ఇచ్చుగాక! (రక్త వర్ణము)

## 21. హరిద్రా గణపతి



శ్రీ హరిద్రా గణపతి పసుపు పచ్చని శరీరచ్ఛాయ. పసుపు పచ్చని మొగము. నాలుగు చేతులు కలిగి భక్తులకు



Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional


అభయమును ఇచ్చుచుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమ వైపున కుడుమును 1, పాశమును 2, ధరించి యుండును. అట్టి శ్రీ హరిద్రా గణపతికి నమస్కరించు చున్నాను. (హరిద్రా వర్ణము)

### 22. ఏకదంత గణపతి



ఈ ఏకదంత గణపతి నల్లని శరీరకాంతితో, లావైన పెద్ద పొట్టతో, నిలిచిన శరీరముతో (నిలిచినవాడై) నాలుగు చేతులతో నుండును. (నామము ఎడమ, ఇతరము కుడి, ఎడమకన్న ఇతరము అని అర్థము). ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి దంతమును 1, జపమాలను 2, అట్లే ఎడమవైపున లడ్డుక మును 1, గొడ్డలిని 2, ధరించియుండును. అట్టి ఏకదంత గణపతిని స్తుతింతును. (శ్యామ వర్ణము)

### 23. సృష్టి గణపతి



ఎఱ్ఱని శరీరకాంతి. ఎలుక వాహనము, నాలుగు చేతులు కల ఈ గణపతి సృష్టి చేయుట యందు సమర్థుడు. అందుచే సృష్టి గణపతి యని ప్రసిద్ధుడాయెను. కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమవైపున మామిడిపండును 1, పాశమును 2, నాలుగు చేతులతో ధరించిన ఈ సృష్టి గణపతి మన యొక్క విఘ్నములను పోగొట్టును గాక! (రక్త వర్ణము).

### 24. ఉద్దండ గణపతి



ఈ ఉద్దండగణపతి ఎఱ్ఱని శరీరకాంతి, పండ్రెండు చేతులు కలవాడు. కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, దానిమ్మపండును 2, పువ్వును 3 పద్మమును 4, వరికంకులను 5, అంకుశమును 6, అట్లే ఎడమవైపున చెఱకు వింటిని 1, గదను 2 రత్నకలశమును 3, నల్లకలువ పూవును 4, చంద్రుని 5, పాశమును 6, పండ్రెండు చేతులతో ధరించి యుండును. పసుపుపచ్చని శరీరకాంతి గల, చక్కని పద్మమును చేతియందు ధరించిన తన ప్రియురాలగు దేవీమూర్తిచే కౌగలించుకొనబడి యుండును. ఇట్టి ఉద్దండ గణపతిని భజించు భక్తులకు శుభములను చేయునుగాక. (రక్త వర్ణము).



Created with nitro PDF professional
download the free trial online at nitropdf.com/professional

## 25. ఋణమోచక గణపతి




ఈ ఋణమోచక గణపతి స్ఫటికమువలె స్వచ్ఛమగు తెల్లని శరీర కాంతితో, ఎఱ్ఱని వస్త్రములతో, నాలుగు చేతులతో నుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమవైపున నేరేడు పండును 1, పాశమును 2, నాల్గు చేతుల యందు ధరించి ఉండును. అట్టి ఋణవిమోచక గణపతి ఎల్లరకు సంతసమును కలిగించునుగాక. (శ్వేతవర్ణము)

## 26. ధుండి గణపతి




శ్రీ ధుండి గణపతికి నాలుగు చేతులు. ఎఱ్ఱని శరీర కాంతి, కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, జపమాలను 2, అట్లే ఎడమ వైపున రత్న పాత్రమును 1, గొడ్డలిని 2, నాలుగు చేతులతో ధరించి ఉండును. ఇట్టి శ్రీ ధుండి గణపతి మనకెల్లరకు సంతసమును కలిగించుగాక! (రక్తవర్ణము)

## 27. ద్విముఖ గణపతి



శ్రీ ద్విముఖ గణపతి ఇంద్రనీలమువలె నల్లని శరీర కాంతులతో, ఎఱ్ఱని వస్త్రములతో, రత్న కిరీటముతో, రెండు ముఖములతో, నాలుగు చేతులతో నుండును. ఈ స్వామి కుడివైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, అంకుశమును 2, అట్లే ఎడమ వైపున రత్న పాత్రమును 1, పాశమును 2, నాలుగు చేతుల యందు ధరించి ఉండును. ఇట్టి ద్విముఖ గణపతి మనకు ఎల్లప్పుడు సంపదల నిచ్చుగాక. (నీలవర్ణము).

## 28. త్రిముఖ గణపతి




శ్రీ త్రిముఖ గణపతి మోదుగు పువ్వువలె చక్కనగు ఎఱ్ఱని శరీరకాంతితో, మూడు ఏనుగు మొగములతో, ఆరు చేతులతో, బాగా విప్పారిన బంగరు తామర పువ్వు నందు చక్కని కర్ణిక యను పీఠము నందు ఆసీనుడై యుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి అభయముద్రను 1, అమృత కలశమును 2, పాశమును 3, అట్లే ఎడమ వైపున వరద ముద్రను 1, జపమాలను 2, అంకుశమును 3, ఆరుచేతులతో ధరించి ఉండును. ఇట్టి శ్రీ త్రిముఖ గణపతి మనల నెల్లరను రక్షించుగాక! (రక్తవర్ణము)




Created with
nitro PDF professional
download the free trial online at nitropdf.com/professional

## 29. సింహ గణపతి



శ్రీ సింహ గణపతి శంఖము, చంద్రుడు మున్నగువాని వలె మిక్కిలి తెల్లనగు శరీర కాంతితో, ఎఱ్ఱని వస్త్రములతో, తొండముతో కూడిన సింహము మొగముతో, ఎనిమిది చేతులతో నుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి వరుసన అభయ ముద్రను 1, పూలగుత్తిని 2, రత్న పాత్రమును 3, చక్రమును 4, అట్లే ఎడమ వైపున వరద ముద్రను 1, కల్పలతను 2, వీణను 3, తామరపూవును 4, ఎనిమిది చేతులతో ధరించి యుండును. ఇట్టి శ్రీ సింహ గణపతి మనల నెల్లరను కష్టముల నుండి రక్షించును గాక! (శ్వేతవర్ణము)

## 30. యోగ గణపతి




శ్రీ యోగ గణపతి యోగ మార్గమున ధ్యాన నిమగ్నుడై యోగ పట్టముతో, ప్రకాశించుచు, లేత సూర్యుని వంటి ఎర్రని శరీరచ్ఛాయతో, ఇంద్రనీలమణుల కాంతి గల నీలపు వస్త్రములతో, నాలుగు చేతులతో, నొప్పారు చుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి అక్షమాలను (జపమాలను) 1, చెఱకు గడను 2, అట్లే ఎడమ వైపున యోగ దండమును 1, పాశమును 2, ధరించును. ఇట్టి యోగ గణపతి మనల నెల్లరను రక్షించుగాక! (రక్తవర్ణము)

## 31. దుర్గా గణపతి




శ్రీ దుర్గా గణపతి పుటము పెట్టిన మేలిమి బంగారు వంటి పచ్చని శరీర కాంతితో, ఎనిమిది చేతులతో, గొప్ప శరీరముతో, ఎఱ్ఱని వస్త్రములతో, నొప్పారు చుండును. ఈ స్వామి కుడి వైపున క్రింది నుండి పైకి తన దంతమును 1, జపమాలను 2, బాణమును 3, అంకుశమును 4, అట్లే ఎడమ వైపున నేరేడు పండును 1, తీగను 2, వింటిని 3, పాశమును 4, ఎనిమిది చేతులతో ధరించియుండును. ఇట్టి శ్రీ దుర్గా గణపతి ఎల్లప్పుడు మనకు సంతసమును కలిగించుగాక! (కాంచన వర్ణము)



## 32. సంకటహార గణపతి

శ్రీ సంకటహార గణపతి లేత సూర్యునివంటి ఎఱ్ఱని శరీరకాంతి కలవారు. ఎఱ్ఱ తామర పూవు నందు ఉపవిష్టుడై, తన ఎడమ విభాగమున పచ్చని శరీరకాంతితో, ప్రకాశించు చున్న నల్ల కలువపూవును చేతితో పట్టుకొనిన ప్రియురాలగు



Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional

బాలాదేవిని వహించు చుండును. ఈతనికి నాలుగు చేతులు, ఏనుగు మొగము, ఎడమ వైపున క్రింది నుండి పైకి పాయస పాత్రమును 1, పాశమును 2, అట్లే కుడి వైపున వరద హస్తమును 1, అంకుశమును 2, నాలుగు చేతులతో ధరించి ఉండును. నల్లని వస్త్రములతో నొప్పారుచున్న శ్రీ సంకటహార గణపతి కష్టముల నుండి మమ్ములను రక్షించుగాక! (రక్తవర్ణము)

## 33. వల్లభ గణపతి



శ్రీ వల్లభ గణపతి ప్రకాశించు సకల భూషణములను ఎడమ చేతి యందు పద్మమును ధరించిన వల్లభ యగు ప్రియురాలిచేత కౌగిలించుకొనబడి యుండును. ఈ స్వామి విశ్వము యొక్క ప్రళయమును (సంహారమును) సృష్టిని, రక్షణ మును చేయు చుండును. ఈతనికి పది చేతులు, కుడివైపున క్రింది నుండి పైకి వరుసన తన దంతమును 1, దానిమ్మ పండును 2, కలువ పువ్వును 3, వరి కంకిని 4, చక్రమును 5, అట్లే ఎడమ వైపున రత్న కలశమును 1, గదను 2, చెఱకు వింటిని 3, పద్మమును 4, పాశమును 5, పది చేతులతో ధరించి యుండును. ఇట్టి రూపముతో విశిష్టములైన కోరికల నిచ్చెడు శ్రీ వల్లభ గణపతి ఎల్లరకు ధ్యానింపదగినవారు.

## 34. సిద్ధిబుద్ధి గణపతి



పచ్చని రంగుగల శరీరముతో, ఒక మొగము, రెండు కన్నులు గలిగి, నవరత్నములు పొదిగిన కిరీటముతో, పీతాంబ రము ధరించి ఎడమచేత పెద్ద పద్మమును ధరించి కుడిచేయి క్రిందికి చాపి యుంచినదియు, జాజిపూవులతో, సంపెంగ పూవులతో చేసిన మాలను ధరించి త్రిభంగిగా నిలువబడి లలితమైన అవయవములతో నున్న సిద్ధి, బుద్ధితో కూడిన గణేశుడు ఎల్లర ధ్యానింప దగినవాడు.

Smaaptham



Created with nitroPDF professional
download the free trial online at nitropdf.com/professional